www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
# సిరి
...People Voice
శుక్రవారం | జనవరి 24, 2025 | సంపుటి-1 | సంచిక-43 | పేజీలు-8



# దమ్ముంటే.. నేరుగా ఎదుర్కో..

## రెండుసార్లు ప్రజలు ఛీకొట్టిన బుద్ధి రాలేదా కాటా..

- ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత దాడులకు తావులేదు..
- పటాన్‌చెరు ప్రజల అభివృద్ధి నా ప్రధాన ఎజెండా..
- తీరు మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలుంటాయి
- ఘటనలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు కావాల్సిందే..
- పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, జనవరి 23 సిరి న్యూస్:**

ప్రజలు రెండుసార్లు ఛీకొట్టిన.. బుద్ధి మారకుండా తిరిగి నియోజకవర్గంలో శిఖండి రాజకీయాలు చేస్తూ వ్యక్తిగత దాడులకు పాల్పడడం మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్‌ను హెచ్చరించారు. గురువారం పటాన్చెరువు పట్టణంలోని క్యాంపు కార్యాలయం పై కాటా శ్రీనివాస్ గౌడ్ వర్గానికి సంబంధించిన వ్యక్తులు దాడి ఘటనను నిరసిస్తూ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ మాట్లాడారు. ఎమ్మెల్యే నివాసం ఉండే క్యాంపు కార్యాలయం పై కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం లాంటిదన్నారు. పటాన్చెరు నియోజకవర్గ

(మిగతా 2వ పేజీలో..)



## మహిళలు వ్యాపార రంగంలో
# రాణించాలి

వారిని కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

సంచార చేపల విక్రయ వాహన ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్



2

## ప్రజాపరిపాలన కార్యక్రమాన్ని
# సద్వినియోగం చేసుకోవాలి

- పేర్లు లేని లబ్దిదారులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు
- రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది
- లబ్దిదారులు పొందే పథకాల్లో జాప్యం ఉండద్దు
- ప్రజాపరిపాలన కోసం వచ్చే లబ్దిదారులకు అన్ని వసతులను ఏర్పాటు చేయాలి
- జిల్లా అధికారులను ఆదేశించిన మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

3

# సీఎం ఫోటో పెట్టని ఎమ్మెల్యే మాకొద్దు..



- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి
- పటాన్ చెరులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం
- మహిపాల్ రెడ్డి డౌన్ డౌన్, గో బ్యాక్, సేవ్ కాంగ్రెస్ నినాదాలతో నిరసన చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు.
- పటాన్ చెరులో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తున్నాడంటూ ఆవేదన.
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసీఆర్ ఫోటో తీసేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు..
- పటాన్ చెరు జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన

3



## నక్సల్స్, డ్రగ్స్‌పై..
# ప్రత్యేక దృష్టి

## శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లవేళలా కృషి చేస్తాం

- సైబర్ క్రైమ్ లో 180 కోట్ల రికవరీ
- పోలీస్ శాఖకు ప్రభుత్వం ఎంతో తోడ్పాటు
- పోలీసుల సంక్షేమ ప్రథమ కర్తవ్యం: డిజిపి జితేందర్

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని డిజిపి జితేందర్ అన్నారు. గురువారం నాడు జిల్లా పోలీస్ ఆఫీస్ లో కవాతు ప్రాంగణం, సెల్యూట్ బేస్ ను ఆవిష్కరించడానికి మెదక్ జిల్లాకు విచ్చేసిన డిజిపి డాక్టర్ జితేందర్ కు పుష్పగుచ్ఛంతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిలు పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు అనంతరం సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని శిలాఫలకంతో ప్రారంభించారు.

మెదక్ ప్రతినిధి, జనవరి 23 సిరి న్యూస్

2

# నక్సల్స్, డ్రగ్స్‌పై ప్రత్యేక దృష్టి








**శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లవేళలా కృషి చేస్తాం**
**సైబర్ క్రైమ్ లో 180 కోట్ల రికవరీ**
**పోలీస్ శాఖకు ప్రభుత్వం ఎంతో తోడ్పాటు**
**పోలీసుల సంక్షేమ ప్రథమ కర్తవ్యం: డిజిపి జితేందర్**

మెదక్ ప్రతినిధి, జనవరి 23 సిరి న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని డిజిపి జితేందర్ అన్నారు. గురువారం నాడు జిల్లా పోలీస్ ఆఫీస్ లో కవాతు ప్రాంగణం, సెల్యూట్ బేస్ ను ఆవిష్కరించడానికి మెదక్ జిల్లాకు విచ్చేసిన డిజిపి డాక్టర్ జితేందర్ కు పుష్పగుచ్ఛంతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిలు పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు అనంతరం సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని శిలాఫలకంతో ప్రారంభించారు. తదుపరి పోలీస్ కవాతు లో పాల్గొన్న డిజిపి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మెదక్ జిల్లాకు మంచి పరేడ్ గ్రౌండ్ రావడం శుభ సూచికమని అన్నారు. పోలీస్ సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా మీకోసం నేనున్నానని అన్నారు. పోలీసులకు క్రమశిక్షణతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. తమ శాఖకు సంబంధించిన ప్రతి విషయన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నానని సరెండర్ లివులు బిల్లుల కోసం 200 కోట్ల రూపాయలు ప్రభుత్వం రిలీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య భద్రతకోసం కూడా 75 కోట్లు విడుదలైనట్లు డిజిపి తెలిపారు. మీకోసం నేనున్నాను అని మెదక్ పోలీస్ శాఖకు భరోసా కల్పించారు. జిల్లాలో కొత్త మండల కేంద్రాలలో పోలీస్ స్టేషన్లు ఏర్పాటుకు చర్యలు చేపడుతామని అన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ పోలీసులు క్రమశిక్షణ గల పోలీసులుగా పేరు సంపాదించుకున్నారన్నారు. రాష్ట్ర ప్రజల శాంతిభద్రత పరిరక్షణ విషయంలో పోలీసులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారని, ప్రజల ఆకాంక్ష మేరకు పోలీసులు విధి నిర్వహణలో కొనసాగిస్తున్నారన్నారు. నక్సల్స్ సమస్య, నార్కోటిక్ డ్రగ్స్ మీద ప్రత్యేక దృష్టి సారిస్తున్నమని పేర్కొన్నారు. రాష్ట్ర పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉందని, టెక్నాలజీ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసులను త్వరితన ఛేదించేందుకు కృషి చేస్తున్నమన్నారు. పోలీస్ శాఖకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని, ఎక్కడ ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరిగిన వందకు డయల్ చేయాలి రాష్ట్ర ప్రజలకు సూచించారు. అర్బన్ ఏరియాలో 10 నిమిషాల్లో గ్రామీణ ప్రాంతాల్లో అయితే 15 నిమిషాలు సంఘటన ప్రదేశానికి చేరుకుంటారని తెలిపారు. పోలీసుల సేవలు ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, 100కు డయల్ సేవలందించేందుకు 2000 వాహనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. సైబర్, డిజిటల్ క్రైమ్ గురి అయితే వెంటనే 1930 కాల్ చేయాలని అని చెప్పారు. సైబర్ క్రైమ్ తో 180 కోట్ల రూపాయలు రికవరీ చేశామని, 300 కోట్లను వేరే అకౌంట్ లోకి వెళ్లకుండా అడ్డుకున్నమని తెలిపారు. పోలీస్ శాఖలు ఖాళీగా ఉన్న పోస్ట్ లు ప్రభుత్వం భర్తీ చేయాలని ఉద్దేశంతో ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ 24 గంటలు సేవలందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మల్టీ జోన్ ఐజీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, ఐజీపి యం.రమేష్ తో పాటు పలువురు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం







సంగారెడ్డి, జనవరి 23 (సిరి న్యూస్) :

సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే,సారథ్యం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యం లో ఈ రోజు మన సంగారెడ్డి పట్టణం లోని వార్డ్ 23 మరియు వార్డ్ 8 మరి కొన్ని వార్డులలో వార్డ్ సభల కార్యక్రమంలో పాల్గొన్న %ు+××జ% చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డ్ లు ,ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తు కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ ఒక్క అవకాశం ఇచ్చిందన్నారు ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు ఈ కార్యక్రమంలో 23 వ వార్డ్ కౌన్సిలర్ కూన వనిత సంతోష్, నాయకులు సునీల్ ,లక్ష్మణ్, భూమేష్, సురేందర్,సంతోష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే నేరుగా ఎదుర్కో..

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజల ఆశీర్వాదంతో మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రజల హృదయాలను గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. కాటా శ్రీనివాస్ గౌడ్ కి అమీన్పూర్ సర్పంచ్ గా ప్రజలు అవకాశం అందిస్తే నిధులు పక్క దారి పట్టించి జైలు పాలు కావడంతోపాటు.. రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి దారుణ ఓటమికి గురైన వ్యక్తులు నేడు తనపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుగా ఉందన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ ప్రకారం మాత్రమే ఆహ్వానాలు అందజేశారు తప్ప.. పార్టీలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందా అని ప్రశ్నించారు. తమ కార్యకర్తలు ప్రతిఘటిస్తే పరిస్థితులు ఎలా ఉండేవని ప్రశ్నించారు. తన కార్యకర్తలు తమ మీద ఒత్తిడి చేసిన నేను వాళ్ళను కంట్రోల్ చేసుకుంటూ అక్కడికి ఎవరిని రాకుండా ఎలాంటి హింస వాతావరణం చోటు చేసుకోకుండా నియంత్రించానని వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృత్తం చేస్తే చూస్తూ ఊరుకోబోమని అందుకు తగ్గ మూల్యం చెల్లిస్తామని తీవ్రంగా రియాక్టయ్యారు. క్యాంపు ఆఫీసు పై దాడి చేసిన దుండగులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని వారి పై కేసు లు నమోదు చేసి జైలుకు పంపాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ ఘటన పై ఇప్పటికే ఐ జి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి

**వారిని కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం**
**సంచార చేపల విక్రయ వాహన ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్**



సిద్దిపేట, జనవరి 23 సిరి న్యూస్:

మహిళలు,మహిళల సంఘాలు వ్యాపార రంగంలో రాణిస్తూ కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ మండల కేంద్రం లో లక్ష్మి జె.యల్.జి సభ్యురాలైన సంగీత కు సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభిస్తూ, మహిళలకు ఇందిరా మహిళా శక్తి ద్వారా సంచార చేపల విక్రయ వాహనాన్ని 60% సబ్సీడి తో పి.యం.యం.యస్.వై స్కీమ్ కింద మహిళలకు అందిస్తూ %చీ×ుఎవీ% లో శిక్షణ అందించి సూచీ శుభ్రత నాణ్యమైన చేపలను, చేపల ఉప ఉత్పత్తులు (ఫిష్, ఫిష్ పకోడా, ఫిష్ 65, ఫిష్ కట్లెట్, పత్రా రి మిర్చి, ప్రాన్స్ పలావ్, అపోలో ఫిష్, ఫిష్ ఇన్ హాట్ గార్లిక్, ఫిష్ ఫ్రై, ప్రాన్స్ స్కీవర్ వంటి స్నాక్స్) తయారు చేసి జన సంచారం కలిగిన ప్రదేశాలలో అమ్ముకొని లబ్ది పొందాలని అన్నారు. మహిళలు వ్యాపారములో రాణించడం కోసము మహిళా శక్తి ద్వారా మహిళా క్యాంటీన్ ల ఏర్పాటు, స్కూల్ యుని ఫార్మ్ కుట్టే బాధ్యత, కుసుమ స్కీమ్ ద్వారా సౌర శక్తి యూనిట్ లను నెలకొల్పడం, వ్యవసాయా అనుభందమైన పాడి గేదెల యూనిట్ లను అందించడం, పౌల్ట్రీ మదర్ యూనిట్స్, పెరటి కోళ్ళ పెంపకం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల నెలకొల్పడం వంటి కార్యక్రమాల ద్వారా లబ్ది పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, జిల్లా మత్స్యశాఖ అధికారి మధుసూదన్, అడిషనల్ డి ఆర్ డి ఓ మధుసూదన్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసుదేవ్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, బిక్షపతి, సీసీలు తిరుపతి, శివ చరణ్ సింగ్, రాజు, రవీందర్, అశోక్, శ్రీలత, మండల అధ్యక్షురాలు మమత, మంగాదేవి, అంజలి పాల్గొన్నారు.

# ప్రజాపరిపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పేర్లు లేని లబ్దిదారులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు**
**రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది**
**లబ్దిదారులు పొందే పథకాల్లో జాప్యం ఉండద్దు**
**ప్రజాపరిపాలన కోసం వచ్చే లబ్దిదారులకు అన్ని వసతులను ఏర్పాటు చేయాలి**
**జిల్లా అధికారులను ఆదేశించిన మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**







మెదక్ రూరల్, జనవరి 23 సిరి న్యూస్:

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపరిపాలన కార్యక్రమానికి తిరిగి గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న విషయం అందరికి తెలిసిందేనని... ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నిర్వహించిన ప్రజా పరిపాలన లో నమోదు చేసుకున్న లబ్దిదారుల పేర్లు లీస్టులో రాకపోతే ఎవరు కూడా ఆందోళన చెందవద్దని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ లబ్దిదారులకు తెలియజేశారు. గురువారం మెదక్ లో పర్యటించిన ఎమ్మెల్యే పట్టణంలోని పలు వార్డుల్లో లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడడమే కాకుండా వారి వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ రేషన్ కార్డు ప్రక్రియ అనేది నిరంతరం కొనసాగుతుందని, రేషన్ కార్డు దాని కోసం ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ఆయన సూచించారు. లబ్దిదారులు పొందే పథకాల్లో జాప్యం ఉండకుండా అధికారులు చొరవ చూసుకోవాలని ఆయన ఆదేశించారు. అంతే కాకుండా ప్రజాపరిపాలన కోసం వచ్చే లబ్దిదారులకు అన్ని విధాలుగా వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆదేశించారు. అనంతరం ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఏవిధంగా రిజిష్టర్ లో నమోదు చేస్తున్నారన్న విషయాన్ని పరిశీలించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

సంగారెడ్డి, జనవరి 23 (సిరి న్యూస్) :



సంగారెడ్డి మండలం కలపగూర్ గ్రామానికి చెందిన రమ ,దుర్గయ్యకు కు రూ.1లక్షల 5వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చక్రపాణి చేతుల మీదుగా వారి నివాసం వెళ్లి లబ్దిదారునికి అందజేశారు. చెక్కు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , చక్రపాణి లకు లబ్దిదారులు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గ గౌడ్, ఆనంద్, జనార్దన్, అంబరీష్, అజయ్ ఉన్నారు.

# సీఎం ఫోటో పెట్టని ఎమ్మెల్యే మాకొద్దు




## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి

**పటాన్ చెరులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**
**మహిపాల్ రెడ్డి డౌన్ డౌన్, గో బ్యాక్, సేవ్ కాంగ్రెస్ నినాదాలతో నిరసన చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు.**
**పటాన్ చెరులో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తున్నాడంటూ ఆవేదన**
**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసీఆర్ ఫోటో తీసేసి**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు**
**పటాన్ చెరు జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన**

పటాన్‌చెరు, జనవరి 23 సిరి న్యూస్:

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఇటీవల బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన సంఘటనను నిరసిస్తూ, నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిరసనకు దిగారు. ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ పటాన్ చెరు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ రహదారిపై బైఠాయించి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి డౌన్ డౌన్..సేవ్ కాంగ్రెస్ అంటూ కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పట్టించుకోవడం లేదని, అన్నింటిలో బీఆర్ఎస్ నాయకులను ప్రాధాన్యత ఇస్తున్నాడని ఆరోపంచారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలో దూసుకెళ్తున్న కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. అయినప్పటికీ పలువురు కార్యకర్తలు లోపలికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను పెట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజాపతినిధులు, నాయకులను నిర్లక్ష్యం చేస్తూ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం సైతం ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కార్యక్రమాలు చేపడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి ఫోటో ఎందుకు పెట్టడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. పనులు పూర్తికాకముందే హడావుడి చేసి ప్రారంభోత్సవాలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంటూ పార్టీ అసలైన నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.





# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



- కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

**గజ్వేల్ జనవరి 23(సిరి న్యూస్) :** క్రీడలు దేహదారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి. రాజమౌళి అన్నారు. నెహ్రూ యువకేంద్ర సహకారంతో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ క్రీడా పోటీలకు సిద్దిపేట జిల్లా స్థాయి సీనియర్ బాలురు, బాలికల ఎంపికను ప్రారంభిం చారు. గురువారం రోజు స్వాతంత్ర్య సమర యోధులలో అగ్రగణ్యుడు ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పరాక్రమ్ దివస్ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. ఇందులో జిల్లా స్థాయి సీనియర్ పురుషుల విభాగంలో 16 మంది, బాలికలలో విభాగంలో 18 మంది చొప్పున ఎంపికయ్యారని.వీరు రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కు వెళ్లే వరకు క్యాంప్ ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్సీ సంతోష్ గుప్త, ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు, ప్రో కబడ్డీ ప్లేయర్ గంగాధర్ మల్లేశం, కౌన్సిలర్ శ్యామల మల్లేశం, నాగరాజు గౌడ్, కబడ్డీ శిక్షకులు, కబడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ యుగాన్ని తలపిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

- ఏడాదిలోనే ప్రతిష్టాత్మక పథకాలతో దూసుకెళ్తున్న ప్రభుత్వం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



**గజ్వేల్ జనవరి 23(సిరి న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో స్వర్ణ యుగాన్ని తలపిస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో పర్యటించి అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి దరఖాస్తులు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ 2 లక్షల పంట రుణమాఫీ చేసి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదవర్గాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ తదితర సంక్షేమ పథకాలు వర్తింపజేయగా, ప్రస్తుతం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇంటి నిర్మాణం కోసం రూ 5 లక్షలు ఇస్తున్న క్రమంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతున్నట్లు ఎద్దేవా చేశారు. మూడుసార్లు కేసీఆర్ కు ఓటేసి గెలిపిస్తే పత్తా లేకుండా పోగా, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలతో జల్సాలు చేస్తున్నట్లు విమర్శించారు. అంతేకాకుండా బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఇక్కడి యువత కోసం, నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, మజీద్ కమిటీ చైర్మన్ మతిన్, వార్డు ఇన్చార్జి రమేష్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంక్ష రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు గుంటుకు శ్రీనివాస్, ఊడెం శ్రీనివాసరెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, బలరాం, అజహర్, సురేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు పథకాలు అందడంలేదు



- మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్

**శివంపేట్ జనవరి 23(సిరి న్యూస్ ):** శివంపేట్ మండల కేంద్రంలోని గోమారం గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా గ్రామ సభ ప్రత్యేక అధికారి నాగేశ్వర్ పంచాయతీ కార్యదర్శి కృష్ణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామసభను బహిష్కరించడం జరిగింది. చంద్ర గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో పూర్తి స్థాయి రుణమాఫీ కాలేదు, అర్హులైన వారికి రేషన్ కార్డు వారి యొక్క పేర్లు రాలేదు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులైన వారికి కాకుండా భూమి ఉన్నవారికి పేరు రావడం సిగ్గుచేటు, వాటితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలలో మహిళలకు ప్రతినెల 2500/- ఇస్తానని ఈ పథకం గురించి మాట్లాడకపోవడం చాలా బాధాకరం. గ్రామసభలో అధికారులతో ప్రజలు రుణమాఫీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారి పేరు లేక వారికి అడిగితే చెప్పకుండా వెళ్ళిపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి ,గ్రామ టిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ పోరాటం నేటి యువతకు ఆదర్శం



**సిద్దిపేట, జనవరి 23 సిరి న్యూస్:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నంగునూర్ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, నంగునూర్ మాజీ మండల అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ , బడే అశోక్, నవీన్, నాగుల గోపి, శ్రీధర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**గజ్వేల్ జనవరి 23(సిరి న్యూస్) :** నెహ్రూ యువకేంద్ర సహకారంతో సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కే జి బి వి హై స్కూల్ గజ్వేల్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పరాక్రమ్ దివస్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సేవా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జాతీయ యువజన అవార్డు గ్రహీత సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ తో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారుమాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ యొక్క ధైర్యం, సంకల్పం, దేశభక్తి యొక్క వారసత్వాన్ని గౌరవిస్తుందని ప్రతి సంవత్సరం జనవరి 23న జరుపుకుంటారని అన్నారు. భవిష్యత్ తరాలకు ఆయన విలువలను పాటించేలా ఈ రోజు స్ఫూర్తినిస్తుందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ క్రీడలలో జాతీయ స్థాయి లో ఆడిన క్రీడాకారులకు ఉపన్యాస వ్యాసరచన పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అనురాధ ఉపాధ్యాయులు సంస్థ ప్రతినిధులు నాగరాజు గౌడ్, బాలకృష్ణ, కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు

# చేగుంటలో ముత్తుట్ మినీ ఫైనాన్షియల్ బ్యాంక్ ప్రారంభం



**చేగుంట, జనవరి 23 సిరి న్యూస్:** మెదక్ జిల్లా చేగుంట లో కొత్తగా ముత్తూట్ మినీ ఫైనాన్షియల్ బ్యాంక్ ను రాష్ట్ర ముత్తూట్ బ్యాంక్ మేనేజర్ మదన్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ మా బ్యాంకు ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందని, మా బ్యాంకు సేవలు మండలంలో ఉన్న ప్రజలు ఉపయోగించుకోవాలని తాను తెలిపారు, అనంతరం బ్యాంకులో జ్యోతి ప్రజలన చేసి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ సంతోష్ కుమార్, రీజినల్ మేనేజర్ ముప్పల రాజు, బ్రాంచ్ మేనేజర్ శేఖర్ గౌడ్, పంచాక్షరి, సోమ సత్యనారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు,



## ఫొటో, వీడియో గ్రాఫర్ సంఘానికి

# స్థలం కేటాయింపునకు ఎమ్మెల్యే రోహిత్‌రావు హామీ



**కొల్చారం మెదక్, జనవరి 23(సిరి న్యూస్):** గత పాలకులగా ఉత్తుత్తి హామీలు ఇవ్వం ఆచరణ ఆమలు చేస్తాం మాటలు కాదు చేతలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మెదక్ జిల్లా నూతన ఫోటో, వీడియో గ్రాఫర్స్ అధ్యక్షుల బాడీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంకు ముఖ్య అతిథిగా విచ్చేశారు.గురువారం రోజున మెదక్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో సర్వసభ్య సమావేశం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార%శీ% శ్రీ సాయి బాలాజీ గార్డెన్ లో నిర్వహించారు. ఫోటో కెమెరాను సృష్టించిన డాగురే చిత్రపటానికి పూలమాల, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యస్ కే హుస్సేన్, జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్, ప్రధాన కార్యదర్శి బండ చంద్రశేఖర్, కోశాధికారి కూచన శ్రీధర్ మరియు వారి కార్యవర్గ సభ్యులచే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ చేత ప్రమాణ స్వీకారం నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో మెదక్ స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో మాటలే తప్ప చేతలు లేవని మేము పనిచేసి చూపిస్తామని ఫోటోగ్రాఫర్ల సంఘానికి స్థలాన్ని కేటాయించడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు..రాష్ట్ర తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంఘం అధ్యక్షుడు ఎస్కే హుస్సేన్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగంలో కెమెరా పై అవగాహన కల్పించారు.రాష్ట్రం ఏర్పాటు చేసిన కుటుంబ భరోసా సంఘంలో ప్రతి ఒక్క సభ్యులు చేరలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి, రాష్ట్ర ముఖ్య సలహాదారులు కేదార్ రెడ్డి, రాష్ట్ర గౌరవ సలహాదారుడు. బూశెట్టి శ్రీధర్. రాష్ట్ర కుటుంబ భరోసా ఇన్చార్జి నాగరాజు. మెదక్ జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దరిపల్లి సురేష్, నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్. ప్రధాన కార్యదర్శి బండ చంద్రశేఖర్. కోశాధికారి .. కూచన శ్రీధర్. వివిధ జిల్లా అధ్యక్షులు. మెదక్ జిల్లాలోని మండలాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సభ్యులు . మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు రామకృష్ణ, గౌరవ సలహాదారులు మంద రా%శీ% కిషన్, గౌరవ సలహాదారులు పూల సాయిరాం,ప్రధాన సలహాదారులు బిసికె బసవరాజ్, జిల్లా కార్యవర్గ ఏకైక సభ్యురాలు పడిగే స్వరూప. జి యం మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు నరేష్ లు . సమన్వయకర్త మన్నె శ్రీనివాస్ ,జిల్లా కోఆర్డినేటర్ గా గిరి . విగ్నేష్ . చింతల్ రవీందర్, సురేందర్, వంశీ, అఖిల శ్రీనివాస్, శ్రీకాంత్ జిల్లాలోని ఫోటో అయిన వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.







## యువత బోస్ అడుగుజాడల్లో నడవాలి



**గుమ్మడిదల, జనవరి 23 సిరి న్యూస్:** మండల కేంద్రమైన గుమ్మడిదల లో యువజన వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొనసాగిద్దాం కొనసాగిద్దాం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగిస్తాం అంటూ నినాదాలు చేశారు. యువజన సంఘాల ప్రతినిధి మంద భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత సుభాష్ చంద్రబోస్ అడుగుజాడల్లో నడవాలని కోరారుకార్యక్రమంలోసి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, యువజన సంఘాల సభ్యులు చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, వి ఎ ఎల్లయ్య, వర్తక సంగం అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, ప్రవీణ్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, రవి కాంత్ రెడ్డి, సంజీవ రెడ్డి, దాసరి ఆంజనేయులు, టీవీ రాంరెడ్డి, కర్ణాకర్ గౌడ్, సూర్యనారాయణ, నల్తూరు యాదగిరి అంబేద్కర్ పాల్గొన్నారు

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు




**సంగారెడ్డి, జనవరి 23 ( సిరి న్యూస్ )**నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా గురు వారం సంగారెడ్డి హిందూ వాహిని ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడు కలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని మాజీ జిల్లా అధ్యక్షులు బీజేపీ నాయ కులు పట్లోళ్ల సమరసింహ రెడ్డి మాట్లాడుతూ యువత నాకు మీ రక్తా న్ని ఇవ్వండి మీకు స్వతంత్రాన్ని ఇ స్తాను అని స్వతంత్ర పోరాటం లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్న మా టని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని పట్టణ నాయకుడు గారెలా విష్ణు, హిందూవాహిని సాయి కిరణ్, గౌతమ్, పెట్లోళ్ల శివ శంకర్, వరప్రసాద్, లడ్డు అవన్ పాల్గొన్నారు.

## జోగిపేటలో సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు



అందోల్, జనవరి 23 సిరిన్యూస్స్వాతంత్ర్య సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం జోగిపేటలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, చాపల వెంకటేశం, శంకరయ్య, కాజా పాషా, బిర్లా శంకర్, రొయ్యల సత్యం, నాయి కోటి అశోక్, దాసరి దుర్గేష్, బాబా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై స్పష్టత కరువు






- పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలి
- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

**ఝరాసంగం జనవరి 23 సిరి న్యూస్ :**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలపై సరైన స్పష్టత లేదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఝరాసంగంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభకు ఆయన హాజరై మాట్లాడారు.ఇది ప్రజా పాలన కాదు అనర్హుల పాలన అన్నారు .అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ,రైతు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులను అందజేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ పేరు బాగుండాలంటే పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ళ ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుధాకర్, గ్రామ ప్రత్యేక అధికారి హర్షవర్ధన్ రెడ్డి ఏపీ రాజకుమార్, ఎపివో రాజ్ కుమార్, ఏఈఓ మంజుల, పంచాయతీ కార్యదర్శి వీరన్న,మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, మాజీ సర్పంచ్ జగదీశ్వర్, నాయకులు సంతోష్ పాటిల్, సంగమేశ్వర్, ఎంపీ నాగన్న పటేల్,ఏజాజ్ బాబా, సామెల్, ఉల్లాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందకపోవడం బాధాకరం



**సంగారెడ్డి, జనవరి 23 ( సిరి న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలలో పేదలకు సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ఊరికి సంబంధించిన పేర్లను గ్రామాల్లో గ్రామసభల్లో వారి పేర్లు రావడం గ్రామాల్లో ఉన్న అసలైన పేదవారికి ప్రభుత్వం సహాయం అందక పోవడం చాలా బాధకరం అని జిల్లా ఎస్సి ఎస్టి అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిట రింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య అన్నారు ప్రజా పాలన దరఖాస్తులు ఎక్కడ పోయినాయి కులగణన సర్వే ఎటుపాయే ఇప్పుడు ప్రజాపాలన గ్రామసభ అని డ్రామా లు చేయటం ఏమిటని ఆయన అన్నారు .మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ పల్లె సంజీవయ్య మాట్లాడుతు ఉమ్మడి పుల్కల్ మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న గ్రామసభలకు హాజరైన ప్రజలను చూస్తే బాదేసిందని ఆయన అన్నారు.

ఎన్నో రోజులు గా కొత్త రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు , కొత్త పింఛన్ కు రైతుబంధు భూమిలేని పేదలకు ఇస్తామని చెప్పినా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12000 భృతి కోసం దరఖాస్తులు తీసుకొని ఎదురు చూపులు చూస్తున్న ప్రజలకు నిరాశ మిగిలిందన్నారు.

మళ్లీ దరఖాస్తులు పెట్టుకోవడానికి ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అయన అన్నారు.ఎర్రోళ్ల పోచయ్య మాట్లాడుతు భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 15000 ఇస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి దాన్ని ఇప్పుడు 12000 ఇస్తాన ని చెప్పి కేవలం ఈజీఎస్ లేబర్ కార్డు ఉన్నవారికే పరిమితం చేయడంలో భూమిలే ని జాబ్ కార్డు లేని చాలామంది ప్రజలు అయో మయం లో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ సంతోష్. డాకూరు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు చిరస్మరణీయం

- విహెచ్పి రాష్ట్ర సహా సంపర్క్ ప్రముఖ్ రామ్ రెడ్డి పెద్ద



**శంకరంపేట,జనవరి 23 (సిరి న్యూస్):** స్వాతంత్ర సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు చిరస్మరణీయమని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహా సంపర్క ప్రముఖ రామ్ రెడ్డి అన్నారు. గురువారం నేతాజీ జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరం పేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని నేతాజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన తో పాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్, శిశు మందిర్ ప్రబంధకారిని సభ్యు లు తదితరులు కూడా పూలమాలలు వేశారు. రామ్ రెడ్డీ మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామ ఉద్యమంలో దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచి పోయాయన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం నేతాజీ ఆజాద్ హిందూ ఫౌస్ సంస్థను ఏర్పాటు చేసి దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రస్తుత యువత విద్యార్థులు ఆయన సూచించిన మార్గంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్, శిశు మందిర్ ప్రబంధ గారిని సభ్యులు జంగం రాఘవులు, బొడ్ల ప్రకాశం, ప్రధానాచార్యులు వీరప్ప, ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి, సీతారామారావు, రవి వర్మ, బుగుడాల కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేటలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పేట ఎస్ఐ శంకర్, ఆర్ వి ఎస్ అధ్యక్షులు గంగారెడ్డి, గాండ్ల సంగమేశ్వర్, హరికిషన్, నరసింహ చారి, సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు పథకాలు అందడంలేదు



- మండిపడ్డ గ్రామస్థులు రసాభాస
- మారిన ప్రజాపాలన గ్రామసభలు

**వెల్దుర్తి, జనవరి 23 సిరి న్యూస్:** వెల్దుర్తి మరియు మాసాయి పేట మండల కేంద్రాలలో గురువారం రోజు ప్రజా పాలన గ్రామ సభలు రసాభాసగా మారాయి. అధికారులు లబ్ధిదారుల లిస్టు చదవడంతో పథకాలు రానివారు ఒకేసారి మాకెందుకు రాలేవు అంటూ మండల స్పెషల్ ఆఫీసర్ ను ప్రశ్నించడం జరిగింది. అదే క్రమంలో వచ్చిన గ్రామస్తులకు కాంగ్రెస్ నాయకులు నచ్చ జెప్పిన గ్రామస్తులు వినలేదు మేజర్ గ్రామ పంచాయతీలకు చాలా తక్కువ రేషన్ కార్డు లు మంజూరు అయ్యాయని అలాగే ఇంది రమ్మ ఆత్మీయ భరోసా కూడా కొంతమందికే వచ్చాయని ఇండ్లు ఉన్నవారికి వచ్చాయని అధికారులపై నాయకుల పై మండిపడ్డారు. అక్కడే ఉన్న బి ఆర్ ఎస్ బిజెపి మరియు కాంగ్రెస్ నాయకులు కూడా ఒకరిపై ఒకరు వాదోపవాదములు చేసుకున్నారు. అక్కడే ఉన్న మండల పోలీస్ యంత్రాంగం మరియు అధికారులు కలగజేసుకొని నాయకులకు నచ్చజెప్పడంతో గొడవ సద్దుమణిగింది. ఆ తర్వాత అధికారులు మరియు నాయకులు గ్రామ సభకు వచ్చిన గ్రామస్తులకు ఇండ్లు ఉన్నవారి పేర్లు ఉంటే వాటిని తొలగిద్దామని ఇంకా ఎవరు లేని వారు ఉంటే ఈరోజు అప్లికేషన్ పెట్టుకోవచ్చని నచ్చజెప్పడంతో గ్రామస్తులు సరే అని రానివారు అక్కడే ఉన్న కౌంటర్ల వద్ద దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాపాలన స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ సెక్రెటరీ బలరాం రెడ్డి కాంగ్రెస్ నాయకులు సుధాకర్ గౌడ్, శేఖ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు మోహన్ రెడ్డి, కృష్ణ గౌడ్ అశోక్ గౌడ్, రమేష్చందర్, చల్ల మహేష్, బిజెపి నాయకులు శేఖర్ గౌడ్, శ్రీనివాస్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులకు పథకాలు ఎందుకివ్వడం లేదు?



**అందోల్, జనవరి 23 సిరి న్యూస్:** రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు స్వీకరణ భాగంగా గ్రామ ప్రజలందరూ మున్సిపల్ చైర్మన్మల్లయ్య , వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ తిరుపతి , మార్వెడు రాష్ట్ర డైరెక్టర్ శేరి జగన్మోహన్ రెడ్డి , మున్సిపల్ సిబ్బందిని నిలదీశారు పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని వచ్చిన వారికి అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి లేనివారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రజలు తిరగబడ్డారు. ఈ ప్రజాపాలన కార్యక్రమం ఫస్టు డబల్ బెడ్ రూమ్ ఎంక్వయిరీ రేషన్ కార్డ్ ఎంక్వయిరీ చేసిన తర్వాతనే మీరు ప్రజాపాలన దరఖాస్తులు తీసుకోవాలని గ్రామ ప్రజలు అన్నారు. అంతేకాకుండా గ్రామ ప్రజలు బిఆర్ఎస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు బిఆర్ఎస్ పాలలో మీరే ఉన్నవారికి డబల్ బెడ్ ఇచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంగ్రెస్ లోకి మీరే మారి మళ్ళీ మీరే వస్తాయని జనాలను నమ్మిస్తున్నారు. ఇది ఎంతవరకు సాధ్యమని గ్రామ ప్రజలు తిరగబడ్డారు మళ్లీ ఒకవేళ మాకు దరఖాస్తు తీసుకొని ఇల్లు రాకుండా రేషన్ కార్డు రాకుండా మళ్ళీ మీరు ఓట్లు అడగడానికి ఎలా వస్తారని అధికారులను నిల దీశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, వార్డ్ ఆఫీసర్ నాగయ్య, తుపాకుల శివ, RP రొయ్యల అనిల్, మరియు మెడికల్ క్యాంప్ వారు, మంజుల ANM, ఆశ వర్కర్ వీరమని, అంగన్వాడీ టీచర్ బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల్లో అధికారులను నిలదీత



- తమ పేర్లు లిస్ట్ లో రాలేదని అధికారులతో వాగ్వాదం
- ఉపాధి హామీలో పని చేయని వారికి ఆత్మీయ భరోసా నా....!
- గంట పాటు నెలకొన్న గందరగోళం అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తా : ఎంపిడివో

ఝరాసంగం జనవరి 23 సిరి న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలపై గ్రామాల్లో చెపడుతున్న ప్రజా పాలన గ్రామ సభ మూడు రోజు అధికారుల నిలదీత మధ్యన కొనసాగింది. మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మండల పరిధిలోని జీర్లపల్లి, కక్కర్ వాడ, మేదపల్లి, గినియార్ పల్లి తదితర గ్రామాల్లో గురువారం అధికారులు గ్రామ సభలను నిర్వహించారు. జీర్లపల్లి గ్రామంలోని రైతు వేధికలో ఏర్పాటు చేసిన గ్రామ సభ కు ఎంపీడీవో హాజరయ్యారు. జీర్లపల్లి గ్రామసభలో గంట పాటు అధికారుల నిలదీత మధ్యన కొనసాగింది. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న తమ పేర్లు లిస్ట్ లో రాలేదని అధికారులతో వాగ్వాదం చేశారు. ఇళ్ళ వద్దకు వచ్చి ఫోటోలు తీసుకున్నా తమను అర్హులుగా గుర్తించకపోవడం ఏమిటని వారిని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకంలో పనుల చేయకున్నా వారి పేర్లు లిస్ట్ లో ఎలా వచ్చాయన్నారు.ఎంపిడివో గ్రామానికి ప్రత్యేక అధికారిగా ఉన్న ఇంత వరకు గ్రామానికి రాలేదని సభలో గ్రామస్తులు ఆరోపించారు. చివరకు ఎంపిడివో కల్పించుకొని తాను దగ్గర ఉండి అర్హులకు అందరికీ సంక్షేమ పథకాలు వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. దీంతో లబ్ధిదారులు సద్దుమణిగారు. గ్రామస్తుల ప్రశ్నలకు అధికారులు సరైన సమాధానలు ఇవ్వలేక అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**సంగారెడ్డి, జనవరి 2 3 ( సిరిన్యూస్ :** స్వాతంత్ర సమర యోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి సందర్భంగా ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రం నేతాజీనగర్ లో ఉన్న సుభాష్ చంద్రబోస్ విగ్రహనికి పూల మాల వేసి నేతాజీ సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, భారత స్వాతంత్ర ఉద్యమం లో ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమం లో వేలాది యువత పాల్గొనేలా దేశ యువత కు చైతన్యం కల్పించిన వీర పోరాట యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఫోరమ్ ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు చాకలి మల్లేశం, మేకల రామస్వామి నేతాజీ యువ సేన నాయకులు శివంగుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నారాయణఖేడ్ జనవరి 23 (సిరి న్యూస్) :** కురుమ సంఘం 2025సంవత్సరం క్యాలెండర్ ని నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు జీఎస్ ప్రభాకర్,కురుమ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వాటర్స్ లో కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం,జిల్లా అధ్యక్షులు బూరుగడ్డ పుష్ప నగేష్ ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు అంజన్న,నాగల్గిద్దా తాజామాజీ వైస్ ఎంపీపీ పండరి, కురుమ సంఘం మండల అధ్యక్షులు గోపాల్ వల్లూరు సర్పంచ్ పండరి,నావనాథ్,యువత నియోజకవర్గం ఉపాధ్యక్షులు దశరథ్ కురుమ,సిర్గాపూర్ మండల అధ్యక్షులు సంతోష్,నగేష్,శ్రీకాంత్, జ్ఞానేశ్వర్,జగన్,బీరప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ లో మాక్ పోలింగ్



**నారాయణఖేడ్; జనవరి 23 (సిరి న్యూస్):** జూకల్ శివారులోని మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్లో గురువారం మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జనవరి 25 జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా స్టూడెంట్స్ లో లీడర్షిప్ క్వాలిటీస్ పెంచడానికి, ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ఆవశ్యకతను తెలియజేసేలా టీచర్లు స్టూడెంట్స్ ఎంకరేజ్ చేశారు. మాక్ పోలింగ్ ఎలక్షన్లలో భాగంగా ఒక సర్పంచ్, ఐదు వార్డులకు ఎన్నికలు నిర్వహించగా స్టూడెంట్స్ సర్పంచుకు వార్డు కౌన్సిలర్లకు నామినేషన్ దాఖలు చేశారు. మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని ఏటిపి ప్రతిభ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా టీచర్లు, స్టూడెంట్స్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమంలో స్టూడెంట్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించాలి



**సంగారెడ్డి, జనవరి 23 ( సిరి న్యూస్ ):** విద్యార్థులకు తలెత్తే ఆరోగ్య సమస్యలు చేపట్టాల్సిన జాగ్రత్తలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలం నుండి ఇద్దరు ఉపాధ్యాయులు ఇద్దరు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారి తెలిపారు. శిక్షణ పొందిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు ఆయా మండలాలలో ప్రతి పాఠశాల నుండి ఇద్దరు మధ్య ఆరోగ్య శాఖ సిబ్బందికి ఇద్దరు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు శిక్షణ పొందిన వారు ఆయా పాఠశాలలో విద్యార్థులకు తలెత్తే ఆరోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. ఈ శిక్షణలో పిల్లల ఆరోగ్య సమస్యలకు సంబంధించి 16 మాడ్యూల్స్ పై నిర్వహించినట్లు తెలిపారు. విద్యాశాఖ తరఫున నలుగురు మాస్టర్ ట్రైనర్ తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టిజెన్ కార్మికులను పర్మినెంట్ చేయాలి




**సిద్దిపేట, జనవరి 23 సిరి న్యూస్:** ఆర్టిజెన్ కార్మికులను పర్మినెంట్ చేయాలని టీజీయుఈఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్వల స్వామి డిమాండ్ చేశారు.తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజుకు చేరాయి. ఎస్సి ఆఫీసు విద్యుత్ భవన్ ముందు జరుగుతున్న దీక్షలకు నల్వల స్వామి మద్దతూ తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీవీఏసి జేఏసీ జిల్లా కో చైర్మన్ కనకరాజు గారు , కో కన్వీనర్ పెర్క సందీప్ , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సీతారాం గారు, జిల్లా ట్రెజరర్ టి.శ్రీనివాస్ , సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్ , మహిళా జేఏసీ నాయకురాలు వరలక్ష్మి, కవిత ,రేణుక, మంగ, అశ్విని,సరిత,జేఏసీ నాయకులు భూపతి రాజు , కుంట కిషన్ ,బండ్ల శ్రీను , చెట్కురి సుధాకర్ పాల్గొన్నారు

# సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**ఝరాసంగం జనవరి 23 సిరి న్యూస్:** ప్రతి ఐదేళ్లకోసారి ప్రభుత్వాలు, ప్రభుత్వ యంత్రాంగం మారుతున్న గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు ఎంత మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని, దశాబ్దాలుగా అవస్థలు పడాల్సి వస్తోందని న్యాల్ కల్ మండల పరిధిలోని గుంజేటి గ్రామానికి చెందిన పలువురు యువకులు వాపోయారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కే.మాణిక్ రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. అల్లాదుర్గంమెటల్ కుంట రోడ్డు, ముంగి ఆదిలక్ష్మి దేవాలయం నుండి మొదలు కొని రామతీర్థం మీదుగా హుసేళ్ళి రోడ్డు, హద్నూర్-రామతీర్థం, గుంజేటి,వడ్డీఉప్పూర్ రోడ్లను బీటీగా మార్చాలని, అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టి రోడ్లను మెరుగు పరచాలని విన్నవించారు. గుంజేటి గ్రామం నుండి జహీరాబాద్ కు ఆర్టీసీ బస్సును కొనసాగించాలని కోరారు.సమస్యలన్నీ పరిష్కరించేందుకు ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే యువకులకు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో యువకులు బాలకృష్ణ, శ్రీనివాస్, మహేష్, తదితరులున్నారు.

# అర్హులకు పథకాలు అందించేందుకు కృషి

- ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్న "ఖేడ్" ఎమ్మెల్యే




**నారాయణఖేడ్ జనవరి 23 (సిరి న్యూస్):** మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ పంచాయతీ లో గురువారం ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ప్రతి ఒక్క పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. గత పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు. గత ప్రభుత్వం కానీ మా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతోందని అన్నారు. ఈ పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నామని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న నా దృష్టికి తీసుక రావాలని ప్రజలను కోరారు. అనంతరం గ్రామం లోని అంగన్వాడి కేంద్రం లో తానికిచేయడం జరిగింది.కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తహశీల్దార్, ఎంపిడీవో, గ్రామ మస్తులు రమేష్ చౌహాన్,పండరి రెడ్డి,మాణిక్యం, మాజీ ఎంపీటీసీలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఇళ్ళ స్థలాలు కేటాయించాలి

### జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు



**ఝరాసంగం జనవరి 23 సిరి న్యూస్:** మండల పరిధిలోని మాచునూర్ గ్రామ శివారులో గల 100/12 సర్వే నెంబర్ లోని 4 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇళ్ళ స్థలాలకు కేటాయించాలని, ఆ స్థలమును కొనుగోలు చేశామని పట్టాదారులకు బెదిరించి ఇతరులు భూమి చుట్టూ కంచెను వేయడం ఏమిటని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు తహశీల్దార్ తిరుమల రావును ప్రశ్నించారు.గురువారం ఝరాసంగం తహసీల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేస్తే వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. 2006 తహశీల్దార్ కార్యాలయం అధికారులే ఆ భూమిని పంచనామా చే సి గ్రామానికి చెందిన నిరుపేదలకు ఇచ్చినట్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశం ఎమ్మెల్యే ముందు అధికారులకు తెలిపారు. గత మూడు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్ళడం జరిగిందన్నారు.



# మహా కుంభమేళాలో మొక్కులు చెల్లింపు

**ఝరాసంగం జనవరి 23 సిరి న్యూస్:** ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా అంగరంగ వైభవంగా జరుగుతోంది. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళా.. ఈనెల 13వ తేదీన ప్రారంభం అయింది. ఇప్పటికే కోట్లాది మంది భక్తులు గంగా, యమునా, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు.మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామ భక్తులు కుంభమేళ ప్రయాగ్ రాజ్ కు చేరుకొని వెళ్లి నదిలో స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకున్నారు. రేవన సిద్దయ్య, నరసింహారెడ్డి, లింగం గౌడ్, రామ్ చందర్, వీరన్న, దంపతులు స్నానాలు ఆచరించినారు

# అర్హులకు పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి

### ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న "ఖేడ్" ఎమ్మెల్యే




**నారాయణఖేడ్ జనవరి 23 (సిరి న్యూస్):** మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ పంచాయతీ లో గురువారం ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ప్రతి ఒక్క పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. గత పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు. గత ప్రభుత్వం కానీ మా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతోందని అన్నారు. ఈ పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నామని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న నా దృష్టికి తీసుక రావాలని ప్రజలను కోరారు. అనంతరం గ్రామం లోని అంగన్వాడి కేంద్రం లో తానికిచేయడం జరిగింది.కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తహశీల్దార్, ఎంపిడీవో, గ్రామ మస్తులు రమేష్ చౌహాన్,పండరి రెడ్డి,మాణిక్యం, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.